RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 345 పేజీలు - 04 వెల - 05/- మంగళవారం 27 ఆగష్టు 2024

సినర్జిన్' కంపెనీ ప్రమాదం..

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం.!

-హోంమంత్రి అనిత.



ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం ఆగస్టు 26: అనకాపల్లి జిల్లా పరవాడలోని సినర్జిన్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడ సినర్జిన్ కంపెనీ.. ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకొని వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తు చేశారు. రెండు ఘటనలపై హోంమంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించానని అనిత చెప్పారు.



# రాష్ట్రానికి 6 కొత్త పారిశ్రామిక పార్కులు!

- చంద్రబాబు ఢిల్లీ వెళ్లి రాగానే రాష్ట్రానికి తీపికబురు
- ఈ వారంలోనే కేంద్ర కేబినెట్ ఆమోదం?
- కేవలం ఏపీకే ఇస్తే విమర్శలు వస్తాయని
- బిహార్, పంజాబ్‌లోనూ మరో 6 పార్కులు
- మొత్తం రూ.25 వేల కోట్ల వ్యయం
- లక్షన్నర కోట్ల పెట్టుబడులకు ఆస్కారం
- సగం మన రాష్ట్రానికి వచ్చే చాన్సు


2లో

## పోలీసుల అదుపులో వైకాపా నేత కొల్లం గంగిరెడ్డి.!



ఆంధ్ర ప్రగతి అన్నమయ్య జిల్లా ఆగస్టు 26: వైకాపా నేత, అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డిని అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైల్వేకోడూరులోని లక్ష్మీ థియేటర్కు సంబంధించిన స్థల వివాదం కేసులో అతడిని ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం థియేటర్ వద్ద గొడవ జరిగింది. ఈ విషయంలో థియేటర్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, విచారణలో భాగంగా కొల్లం గంగిరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో సోమవారం గంగిరెడ్డి అనుచరులు థియేటర్ వద్ద గొడవకు దిగారు.సోమవారం సాయంత్రం దాదాపు గంట పాటు రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్లో గంగిరెడ్డిని విచారించిన పోలీసులు ఆ తర్వాత విడిచిపెట్టారు. కానీ, ఎస్పీ విద్యాసాగర్కి సమాచారం ఇవ్వడంతో వెంటనే అతడిని తన వద్దకు తీసుకురావాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో మళ్లీ అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ ప్రస్తుతం మదనపల్లెలోనే ఉండటంతో అక్కడికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పుల్లంపేట మండలానికి చెందిన గంగిరెడ్డి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్గా పేరొందారు. పలు ఎర్రచందనం కేసుల్లో గతంలో తెదేపా ప్రభుత్వం గంగిరెడ్డిని అరెస్టు చేసింది. అయితే, వైకాపా హయాంలో అతడిని విడుదల చేశారు. ఆ తర్వాత ఆ పార్టీలో చేరిన గంగిరెడ్డి.. అనేక సెటిల్ మెంట్లు, భూదందాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు



2లో



## మంకీపాక్స్ కలకలం..

అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం

2లో

## బదిలీలు కోసం ఒక్క పైసా ఇచ్చినా చర్యలు.!

-మంత్రి అచ్చెం నాయుడు.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26: రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి. 13 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయి అని మంత్రి అచ్చెం నాయుడు తెలిపారు. ఏ మంత్రి, ఏ శాఖను రివ్యూ చేసిన ఎక్కడా అప్పులు తప్ప ఆదాయం కనిపించడంలేదు.కానీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్న ఒకొక్క హామీని నెరవేరుస్తాం. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పెంచిన పింఛన్లు అందించాం.రాష్ట్రంలో మరో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి అంచనా వేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రేయోభిలాషులు, ఎన్‌ఆర్ఐ సోదరులు ఇచ్చిన డబ్బులతో అన్న క్యాంటీన్ నడిపాం. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్నాను. ఛాలెంజింగ్ గా ఉన్న కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహిస్తాను. ప్రజలు మెచ్చే నాయకుడిగా నేను పనిచేసి చూపిస్తాను. అధికారులు బదిలీలు పార్దర్శకంగా జరుగుతాయి. అటెండర్ నుండి ఉన్నతాధికారి వరకు బదిలీలు కోసం ఒక్క పైసా ఇచ్చినా తీసుకున్న చర్యలు తీసుకుంటాము. బదిలీల కోసం పైరవీలుకు ప్రోత్సహించవద్దు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు గౌరవాన్ని పెంచే విధంగా పని చేస్తాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు మంత్రి అచ్చెం నాయుడు.

## మిస్ ఇండియా పోటీల్లో ఎస్సీ, ఎస్టీలు మైనార్టీలు లేరు.!

-రాహుల్ గాంధీ



2లో

## కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా



2లో

## బిజెపిని దెబ్బతీసేందుకు దుష్ప్రచారం



పారదర్శకంగా పార్టీ సభ్యత్వ నమోదు

బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి

2లో

# రాష్ట్రానికి 6 కొత్త పారిశ్రామిక పార్కులు!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26:
పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో ఆరు కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించింది. చంద్రబాబు ఈ నెల 17, 18, 19వ తేదీల్లో ఢిల్లీలో పర్యటించి ప్రధాని మోదీ, కేంద్ర హోం, ఆర్థిక మంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్ తదితరులను కలిసి వచ్చారు. ఆ వెంటనే రాష్ట్రంలో కొత్త పార్కుల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి తీపి కబురు అందించింది. రూ.25 వేల కోట్లతో 3 రాష్ట్రాల్లో 12 కొత్త పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనుంది. వీటిలో సగం అంటే.. ఆరు పార్కులు మనకే ఇస్తున్నారు. మిగతా ఆరు బిహార్, పంజాబ్ రాష్ట్రాలకు ఇవ్వనున్నారు. ప్రత్యేకించి ఏపీలో మాత్రమే ఏర్పాటు చేస్తే రాజకీయంగా విమర్శలు వస్తాయన్న ఉద్దేశంతో పంజాబ్, బిహార్‌లకూ కేటాయించిందని పారిశ్రామిక నిపుణులు అంటున్నారు. ఈ 12 కొత్త పార్కులకు ఈ వారంలోనే కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపనున్నట్లు 'బిజినెస్ స్టాండర్డ్' పత్రిక కూడా వెల్లడించింది. కొత్త ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో రాష్ట్రాల్లో గణనీయమైన పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. ఈ కొత్త పార్కుల్లో పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా రూ.లక్షన్నర కోట్ల విలువ చేసే పెట్టుబడులను ఆకర్షించవచ్చని మరో నివేదిక పేర్కొంది. అందులో సగం పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని.. అదే జరిగితే పెద్దఎత్తున ఉపాధి కల్పనకు ఆస్కారం ఉంటుందని అంటున్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కొత్త పార్కుల ఏర్పాటు లక్ష్యం.
'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవల్‌పమెంట్ ప్రోగ్రాం'లో ఈ కొత్త పార్కులను చేర్చనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత నెలలో బడ్జెట్ ప్రసంగంలోనే వెల్లడించారు. ఇదే అవకాశంగా రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక పార్కులను సాధించేందుకు చంద్రబాబు ఇటీవల ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో చర్చలు జరిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్రం ఏపీకి ఏకంగా ఆరు పార్కులు ఇచ్చేందుకు సుముఖత తెలిపింది. కేంద్రం సహకారంతో రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లతో కూడిన ప్రణాళికాబద్ధమైన సమగ్ర పారిశ్రామిక నగరాల నిర్మాణానికి టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రానికీ లేని విధంగా మనకు 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని పశ్చిమ తీరం కంటే తూర్పు తీర ప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానమై ఉంది. నదుల అనుసంధానం కూడా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలమైన అంశం. ఇవన్నీ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి కాబట్టే దేశంలో కొత్తగా నెలకొల్పనున్న పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చంద్రబాబు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకం కల్పించి అవసరమైన అన్ని అనుమతులను వేగంగా ఇవ్వగలిగితే.. పరిశ్రమలు కూడా అంతే త్వరగా ఏర్పాటవుతాయని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

# కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం
# పాలీగ్రాఫ్ పరీక్షలో భిన్న కథనాలు

### తాను వెళ్లేవరకు మరణించిన స్థితిలో డాక్టర్
### నిందితుడు సంజయ్‌రాయ్ వెల్లడించినట్లు కథనాలు






కోల్‌కతా, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 26:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పారన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే, పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే సివిక్ వాలంటీర్ అయిన సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించి నప్పుడు.. ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడట. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ.. పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడింది తానేనంటూ అంతకు ముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్యబృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతీ నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే లేనట్లు కన్పించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపర్చగా.. సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

# బిజెపిని దెబ్బతీసేందుకు దుష్ప్రచారం

### బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి



రాజమండ్రి, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 26:
అత్యధికంగా సభ్యత్వం కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద పారట్‌ఈగా బిజెపి ప్రజల్లో మన్ననలు పొందిందని బీజేపీ అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి అన్నారు. బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అప్పట్లో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని పురందేశ్వరి పేర్కొన్నారు. 2014 లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980 వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని పురందేశ్వరి పేర్కొన్నారు. చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారన్నారు. అందువల్లనే ఎన్నికల్లో సీట్లు తగ్గాయన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. రాజ్యాంగానికి కట్టుబడి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు.

# ఏపీలో మంకీపాక్స్ కలకలం..
# అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26:
ప్రపంచవాప్తంగా హడలెత్తిస్తున్న మంకీపాక్స్ ఏపీలోనూ కలకలం రేపింది. దుబాయ్?నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు వార్తలు రావడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. అందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది.సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్‌డాక్టర్‌వెంకటేష్‌తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. ఇదిలావుంటే డబ్ల్యూహెచ్‌వోహెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. అన్ని రాష్ట్రాల్లోనూ టెస్టింగ్? కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. గాంధీ ఆస్పత్రిలో ఇందుకోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు.

# అన్నక్యాంటీన్లలో ఒక్కరోజు భోజనం ఖర్చును విరాళంగా ఇచ్చిన సెల్ కాన్ సీఎండీ వై.గురు.!

### -తన జన్మదినం సందర్భంగా 100 అన్నక్యాంటీన్లలో భోజనానికి రూ.26.25 లక్షలను సీఎం చంద్రబాబుకు విరాళంగా అందజేత.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26 :
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న అన్నక్యాంటీన్లకు విరాళం అందించేందుకు ప్రజలు, దాతలు విరివిగా ముందుకొస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వ్యాపారవేత్త, సెల్ కాన్ సీఎండీ వై. గురుస్వామి నాయుడు రూ.26.25 లక్షలను అన్నక్యాంటీన్లకు విరాళంగా అందించారు. ఈ నెల 31వ తేదీన తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 100 అన్నక్యాంటీన్లలో భోజనం ఖర్చుకు ఆ మొత్తాన్ని ఖర్చు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. వేలమంది కడుపు నింపుతున్న ఈ కార్యక్రమంలో తన వంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు గురుస్వామి నాయుడు తెలిపారు. పేదలకు రూ.5లకే అన్నం పెట్టాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించిన అన్నక్యాంటీన్ల నిర్వహణలో భాగస్వాములయ్యేందుకు వివిధ వర్గాల ప్రజలు, వ్యాపారులు ముందుకు రావడం అభినందనీయమని సీఎం అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా అన్నక్యాంటీన్లలో ఒక రోజు భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చిన గురుస్వామి నాయుడుని సీఎం చంద్రబాబు అభినందించారు. పేదల కడుపు నింపే ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎవరైనా తమకు తోచిన స్థాయిలో విరాళం అందించవచ్చని సీఎం అన్నారు.

# మిస్ ఇండియా పోటీల్లో ఎస్సీ, ఎస్టీలు మైనార్టీలు లేరు.!
# -రాహుల్ గాంధీ

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు26: కులం కాన్సెప్ట్ తో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత..దేశ ప్రతిపక్ష నేత చేస్తున్న రాజకీయం కాస్త లైన్ క్రాస్ అయిపోతోంది. ఆయన అన్ని రంగాల్లో కులాల వారీగా ప్రాధాన్యత దక్కాలని అనుకుంటున్నారు. చివరికి మిస్ ఇండియా పోటీల్లో కూడా మిస్ ఇండియా పోటీల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటీ వాళ్ళు ఎందుకు ఉండట్లేదని ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రశ్నించేశారు. అంతే కాదు.. తాను మిస్ ఇండియా లిస్ట్ తీసాను అందులో ఒక్క దళిత్, ఆదివాసి, ఓబీసీకి సంబంధించిన మహిళా ఉండరు.. బాలీవుడ్‌లో సైతం 90 శాతం వీళ్ళు ఎవ్వరు ఉండరని తేల్చారు. రాహుల్ గాంధీ మాటలు విని ఎదురుగా ఉన్న వాళ్లు కూడా అవాక్కయ్యారు. మిస్ ఇండియా పోటీలు దేశ జనాభాలో 99.9 శాతానికి సంబంధం లేనివి. అదో లోకం., అక్కడ కూడా ఈ కుల ప్రస్తావన ఎందుకో ఎదురుగా కూర్చున్న వారికి అర్థం కావడం లేదు. ఇక బాలీవుడ్ అవకాశాల గురించీ ఆయన మాట్లాడుతున్నారు. బాలీవుడ్ అగ్ర హీరోలంతా ముస్లిం వర్గాలకు చెందినవే. కానీ ఎప్పుడూ ఎవరూ అలా అనుకోలేదు. కానీ రాహుల్ గాంధీ మాత్రం.. హీరోయిన్లు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లో ఎదుకు లేరని అంటున్నారు. నిజానికి కులాల్ని చూసి అవకాశాలిచ్చేంత స్థాయికి బాలీవుడ్ మాత్రమే కాదు.. ఏ సినీ పరిశ్రమ కూడా ఎదగడమో.. దిజారడమో చేయలేదు. రాహుల్ మాత్రం రిజర్వేషన్ల కేటగిరిలోకి సినీ పరిశ్రమ, అందాల పోటీల్ని కూడా తీసుకు రావాలన్నట్లుగా మాట్లాడుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు మృతి బాధాకరం.!

### -రాజకీయాల్లో కష్టపడి ఎదిగిన వ్యక్తి డేవిడ్ రాజు.

### -మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26:
మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు మృతి బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాడు ఒంగోలు క్లౌపేటలో రెండవ లైన్ నందు డేవిడ్ రాజు స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...డేవిడ్ రాజు ఎంపీపీ స్థాయి నుంచి కష్టపడి ఎదిగాడని అన్నారు. జడ్పీ చైర్మన్ గా ప్రకాశం జిల్లా అభివృద్ధి కృషి చేశారని, సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించారని మంత్రి కొనియాడారు.రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ డేవిడ్ రాజు ఏ పదవిలో ఉన్నా ప్రతిక్షణం ప్రజాసేవకు పాటుపడ్డాడని ఉన్నారు.
డేవిడ్ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 27 ఆగష్టు 2024




# ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల సమస్యలు పురస్కరిస్తాం.!

**- నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు టిడిపి నాయకులు మరియు సమస్యలతో వచ్చిన ప్రజలు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.మీ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వరమే పరిష్కరిస్తామన్నారు. అలాగే అక్కడికి సమస్యలతో వచ్చిన వారితో మాట్లాడి అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు.తెలుగుదేశం పార్టీ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటుందని నంద్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు . నంద్యాల అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు , సంఘాల నాయకులు , ప్రజలు కలిసి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.







# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా తలసేమియా చిన్నారులు మరియు గర్భిణీ మహిళల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు.
నంద్యాల పట్టణంలోని పోన్నాపురం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా తలసేమియా చిన్నారులు మరియు గర్భిణీ మహిళల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని 19 వార్డు పోన్నాపురం ఇంచార్జ్ కోడూరు జగదీష్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం మరియు గర్భిణీ మహిళల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలా పండగ పూట్ల పుట్టినరోజులు సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓ మంచి కార్యక్రమాన్ని తీసుకుని ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఉండాలన్నారు. రక్తదాన శిబిరాలు మొక్కలు నాటే కార్యక్రమం,అనాధలకు అన్నదాన కార్యక్రమాలు అలాంటివి చేయడం చాలా శ్రేయస్కరమని . ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కోడూరు జగదీశ్ ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నంద్యాల సమన్వయకర్త పీడతల సుధాకర్ పబ్బతి రవి శీలం శ్రీకాంత్ విద్యాకమిటి చైర్మన్ నాగార్జున, వంశీ, క్రిష్ణ, రాఘవ, నరసింహ,టిడిపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న

## మంత్రి ఫరూక్ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి , ఫిరోజ్.









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయం లో శ్రీకృష్ణ టెంపుల్ కమిటీ సభ్యుల మరియు మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఏపీ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేనన్నారు . ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చున్నారు . కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం రాష్ట్రంపై , నంద్యాల ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులైన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ పిచ్చికె నాగార్జున, మాజీ కౌన్సిలర్ విశ్వనాథ్ రెడ్డి లను ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పార్థసారథి , వాకా వరప్రసాద్ యాదవ్ , సాయి సప్లయర్స్ గోపాల్ , అజ్మీర్ 29 వ వార్డు ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు 19 వ వార్డు వడ్డె జనార్ధన్ పృధ్వీరాజ్ యాదవ్ చంద్రస్వామి బోధనం చంద్రశేఖర్ యాదవ్ విజయచంద్రుడు యాదవ్ , కామిని మల్లికార్జున కేఎల్ దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి.

**-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 25:
విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులుచెల్లించి, సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ, సకాలంలో తమ బిల్లులు చెల్లించి,అపరాధ రుసుం భారిన పడకుండా చూసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులు కొట్టిన వెంటనే 15 రోజుల్లోగా చెల్లిస్తే, ఎటువంటి అపరాధ రుసుము కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ యాప్ లో లాగిన్ అయ్యి, సర్వీస్ నెంబర్ ఎంటర్ చేసి, గూగుల్ పే, ఫోన్ పే లేదా విద్యుత్ యాప్ ద్వారా బిల్లులను చెల్లించవచ్చున్నారు. గృహాలకు విద్యుత్ వినియోగించే వారు గడువులోపు, విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

# చింతల సుబ్బరాయుడు మరణించడం మా కుటుంబానికి టిడిపి పార్టీకి తీరని లోటు.

**- నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు మరణించడం మా కుటుంబానికి టిడిపి పార్టీకి తీరని లోటని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మా నాన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ చింతల సుబ్బరాయుడు బాల్య మిత్రులని ఎప్పుడు కూడా ఆప్యాయంగా పలకరించే వ్యక్తి చింతల సుబ్బరాయుడు అని అటువంటి మంచి వ్యక్తిని ఈరోజు మనం కోల్పోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించాలి.

## మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి పై..

# కార్యాలయం ముట్టడి



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శాఖా కార్యదర్శుల. సహాయ కార్యదర్శిల ముఖ్య నాయకుల సమావేశానికి భూమని శ్రీనివాసులు అధ్యక్షత వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హాజరై మాట్లాడుతూ..
నంద్యాల పట్టణంలో సమస్యలు తాండవిస్తున్నాయి సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు అవినీతిలో కూర్కుపోవడం జరిగింది. పట్టణంలో ప్రజలు దోమలతో సీజన్ వ్యాధులతో అల్లాడుతూ కూలి నాలి చేసుకున్న సొమ్మును ఆసుపత్రులకు తగలేయడం జరుగుతుంది. ఏ వార్డులో చూసినా సమస్యలు భూతంలా కనపడుతున్నాయి గత 15 సంవత్సరముల నుండి కుందు మద్దిలేరు శామకాలవ వరదల రక్షణ గోడ మధ్యలోనే నిలబడింది దానిని పట్టించుకునే నాధుడే లేడు అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఇంతవరకు ఆ పదిపాదనే లేదు చిన్నపాటి వర్షానికి పట్టణంలో వర్షపు నీరు రహదారులలో నిలిచి వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు పట్టణంలోని శివారు ప్రాంతాలలో సమ్మేరియాలలో సిసి రోడ్లు లేక సరైన వీధి దీపాలు డ్రైనేజీలు ఇప్పటికీ కనీసోపు మేరకు కూడా కనబడడం లేదు ఈ సమస్యలన్నిటి పైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల పెద్ద ఎత్తున పట్టణ ప్రజలను కలుపుకొని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రియాజ్ ఖలీల్ కరిముల్లా చాంద్ బాషా హుస్సేన్నా సుబ్బరాయుడు కలాం రమేష్ సుబ్బరాయుడు సాల మద్దిలేటి మద్దయ్య నాగరాజు సుశీలమ్మ తులసమ్మ కృష్ణ ఆనంద్. ప్రసాద్. శిక్షావలి. దానం సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా సీనియర్ చదరంగం జట్ల ఎంపిక పోటీలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో సీనియర్ ఓపెన్,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, క్రీడా భారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, క్రీడాభారతి కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడా అన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. సోమేశుల నాగరాజు మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు.
ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓపెన్ మరియు బాలికల జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలలో నంద్యాల జిల్లా వివిధ పాఠశాలల నుండి 200 క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.డాక్టర్ రవి కృష్ణ, నిమ్మకాయల సుధాకర్ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

# మిజోరం గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు ను
# సత్కరించిన నిమ్మరాజు

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం, ఆగస్టు 26: దేశంలో ఓవైపు సోషల్ మీడియా దూసుకెళ్తుండగా, మరోవైపు సమస్యలతో పత్రికా రంగం కునారిల్లుతోందని, ప్రభుత్వాలే సహకరించి ఆదుకోవాలని సీనియర్ జర్నలిస్ట్, ఎపియుడబ్ల్యుజె ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి (1990-2001) నిమ్మరాజు చలపతిరావు కోరారు. రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన పత్రికా రంగ పూర్వవైభవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చేలా సహకరించాలని మిజోరం గవర్నర్ డా. కంభంపాటి హరిబాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విశాఖలో డా. కంభంపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. టెలికాం రంగానికి మహర్దశ, దేశాభివృద్ధిలో మీడియా పాత్ర, తదితర అంశాలు వీరి మధ్య ప్రస్తావనకు వచ్చాయి.




డా. కంభంపాటి స్వగ్రామం ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో ఐదేళ్లు భాషా ప్రవీణ కోర్సు చదవటం తన అదృష్టమని నిమ్మరాజు అన్నారు. ఆపై హైదరాబాదులో ఏడాది పాటు తెలుగు పండిట్ కోర్సు పూర్తి చేసి, ఆంధ్రపత్రికలో తెనాలి విలేకరిగా చేరినట్లు గుర్తుచేసుకున్నారు. తరువాత ఉలవపాడు సమితి మొగిలిచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఆంధ్రపత్రిక ప్రకాశం జిల్లా ప్రత్యేక ప్రతినిధిగా వుంటూనే 18 నెలల పాటు పనిచేసినట్లు తెలిపారు. జర్నలిజంపై మక్కువతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, గుంటూరులో బ్యూరో చీఫ్ గా చేరినట్లు గుర్తుచేశారు. జర్నలిజానికే తన జీవితం అంకితమని నిమ్మరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఎస్ఆర్ ఫ్రూట్స్ జ్యూస్ అండ్ స్నాక్స్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26: నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు షేక్ సత్తార్ భాష ఏర్పాటుచేసిన ఎస్ఆర్ ఫ్రూట్స్ జ్యూస్ అండ్ స్నాక్స్ షాప్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలు , యువకులు ఇలా చిన్నచిన్న షాపులు ఏర్పాటు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఒకరి మీద ఆధారపడకుండా తామే నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈరోజు ఎస్ఆర్ ఫ్రూట్స్ జ్యూస్ అండ్ స్నాక్స్ షాప్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కండె శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు ఖలీల్, బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, నాగరాజు , , చింతల పల్లె వాసు, చాంద్, జనసేన పార్టీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మానవతావాది మదర్ దేరిసా
# సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 26 : డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో మానవతావాది అమ్మ మదర్ థెరిసా గారి జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

మదర్ థెరీసా ఆగష్టు 26, 1910 జన్మించారు. ఈమె అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని మన భారతదేశంలోని కోల్కతా(కలకత్తా) లో 1950 లో స్థాపించారు. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలో మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసారు. మాల్కం ముగ్గేరిడ్జ్ చే రచింపబడిన సమ్ థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ అనే పుస్తకం మరియు డాక్యుమెంటరీ ద్వారా 1970 ల నాటికి మానవతావాది మరియు పేద ప్రజల మరియు నిస్సహాయుల అనుకూలు రాలిగా అంతర్జాతీయ కీర్తిని పొందారు. ఈమె తన మానవసేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని మరియు 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందారు.
మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, కుష్టు మరియు క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, ఆహార కేంద్రాలను, బాలల మరియు కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను మరియు పాఠశాలలను స్థాపించింది. ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు మరియు సంస్థలచే ప్రశంసింపబడిన మహోన్నతమైన స్త్రీమూర్తి . ఈమె 5-9-1997 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయురాలిని ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి కోరారు.

# కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

## మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా

న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి ఆగస్టు 26:జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# త్వరలోనే చెత్తపన్ను రద్దు

**వైసీపీ పాలనలో అవినీతి కొత్త పుంతలు**

**మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం**

**తిరుపతి పట్టణాభివృద్ధి సమీక్షలో మంత్రి నారాయణ**

తిరుపతి, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 26: వైసీపీ పాలనలో అవినీతి కొత్త పుంతలు తొక్కిందని మంత్రి నారాయణ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని అన్నారు. మున్సిపల్ శాఖలోని సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్నును కూడా త్వరలోనే రద్దు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరపాలిక,



పట్టణాభివృద్ధి అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. తిరుపతిలో తాగునీటి సరఫరా, యూడీఎస్‌ల పనితీరుపై సమీక్ష చేశారు. కండలేరు, బాలాజీ జలాశయాల్లో నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి వాసులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటిని వారానికి ఒకసారి పరీక్షించాలని సూచించారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని మంత్రి నారాయణ
తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలను తేలుస్తామని స్పష్టం చేశారు. 2014-19 మధ్య ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులకు రాష్ట్ర వాటా కేటాయించ లేదని ఆరోపించారు.
2023-24లో కేంద్రం కేటాయించిన నిధులను దారిమళ్లించారని అన్నారు. తుడాలో జీతాల కోసమే రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఏ అభివృద్ధి సంస్థకూ లేని రీతిలో తుడాలో ఖర్చులు చేశారని మండిపడ్డారు. ఉద్యోగులను నియమించి సొంత పనులకు వాడుకున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిమాపక, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలతో తమ శాఖ సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానిస్తామని పేర్కొన్నారు.

# కుప్పకూలిన భారీ శివాజీ విగ్రహం

**గతేడాది ఆవిష్కరించిన ప్రధాని మోడీ**



ముంబై, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 26:
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది అట్టహాసంగా ఆవిష్కరించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ 35 అడుగుల ఎత్తయిన విగ్రహం సోమవారంనాడు కుప్పకూలింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ ఫోర్ట్‌లోని ఈ విగ్రహం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్టు అధికారులు తెలిపారు. విగ్రహం కూలిపోవడానికి కారణం తెలియలేదు. అయితే, గత రెండు మూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు, ఈదురుగాలులు ఇందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికారులు, జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకోగా, విగ్రహం కూలిపోవడానికి కారణాలు, ఏ మేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణుల అంచనా వేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది డిసెంబర్ 4న 'నేవీ డే' సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాజ్‌కోట్ ఫోర్ట్‌లో జరిగిన వేడుకల్లో సైతం పాల్గొన్నారు. శివాజీ మహరాజ్ 35 అడుగుల విగ్రహం కుప్పకూలడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్‌సీపీ (ఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి జయత్ పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని, కేవలం ప్రధానమంత్రితో విగ్రహావిష్కరణ చేయించడం పైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు. కాగా, విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించినట్టు శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

# సెప్టెంబరు 1 నుంచి రెవెన్యూ సదస్సులు

## : మంత్రి మండిపల్లి

**కలెక్టర్ నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సదస్సులకు హాజరు**

**రికార్డుల ట్యాంపరింగ్ పై ఫిర్యాదులకు పరిష్కారం లభిస్తుందన్న మంత్రి**

**ఎన్టీఆర్ భవన్ లో నేడు ప్రజల నుంచి వినతుల స్వీకరణ**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26: ఏపీలో సెప్టెంబరు 1 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. జిల్లా కలెక్టర్ నుంచి కిందిస్థాయి అధికారుల వరకు ఈ సదస్సుల్లో పాల్గొంటారని వెల్లడించారు. గత ఐదేళ్లలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. కాగా, రెవెన్యూ సదస్సుల ద్వారా ఆన్ లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై ఫిర్యాదులకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఇవాళ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి



వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని అన్నారు.